08–05–2020

అమరావతి

## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతో సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష

- అమరావతి:పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్ జగన్ సమీక్ష:
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది సహా పలువురు అధికారులు హాజరు.

### ఉపాధి హామీ పనులు

- కరోనా కారణంగా ఉపాధి హామీ పనులు మందగించాయన్న అధికారులు
- భౌతిక దూరం పాటిస్తూ పనులు మొదలుపెట్టామని, ఇప్పుడిప్పుడే పనులు వేగం అందుకున్నాయన్న అధికారులు
- వర్షాలు వచ్చే లోపు వీలైనన్ని పని దినాలు కల్పించాలన్న సీఎం
- ఉపాధి హామీ పథకంలో కూలీలకు వీలైనన్ని ఎక్కువ పని దినాలు కల్పించాలన్న సీఎం

### గ్రామాల్లో అభివృద్ధి

- గ్రామాల్లో చేపట్టిన గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రగతిని వివరించిన సీఎం.
- గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలల్లో నాడు–నేడు కార్యక్రమాలు అత్యంత ప్రాధాన్యమైనవి: సీఎం
- వీటి నిర్మాణాలు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది: సీఎం

- 16,208  వార్డు, గ్రామ సచివాలయాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నాయని నివేదించిన అధికారులు.
- పరీక్షలకు అనుమతులు రాగానే భర్తీ చేస్తామని వెల్లడి.
- పాఠశాలల్లో నాడు–నేడు కార్యక్రమాలు జూలై 31 కల్లా పూర్తి చేస్తామని వెల్లడి
- గ్రామ సచివాలయాల నిర్మాణం ఆగస్టు 31 కల్లా  పూర్తి చేయడానికి యత్నిస్తున్నామన్న అధికారులు
- మార్చి 31, 2021 కల్లా రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్న అధికారులు.

..............